www.prepp.in

Prepp
Your Personal Exams Guide

UPSC CSE 2017 MAINS PAPER 7 NOVEMBER 03, 2017 TELUGU OPTIONAL PAPER - II QUESTION PAPER

STH-D-TLG

# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / ( LITERATURE )

| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **250** |
|---|---|
| *Time Allowed : **Three Hours*** | *Maximum Marks : **250*** |

---

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడి**టికైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదవరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టి వేయక పోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu Script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

## SECTION A

**Q1.** **ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి :** *10×5=50*

(a) క్రింది పద్యంలోని రసానుగుణాన్ని పరిశీలించండి. *10*

అమ్మని యల్గి చూచుడును నా క్షణ మాత్రన గోత్ర ధారుణీ
ధ్రమ్ములు వ్రయ్యు నయ్యుసుము దక్కఁగ నంబుధు లింకు మూఁడులో
క మ్ములు దిర్దిరం దిరుగు గాడ్పు చలింపఁగ నోడు నుగ్రతం
బమ్మిన యట్టి కోప పరుపాలికి భామలు వోవ నోడరే

(b) క్రింది పద్యంలో స్ఫురించే రాజనీతిని విశ్లేషించండి. *10*

వచ్చిన వాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు; రా
లచ్చికినై పెనంగిన బలంబులు రెండును గెల్వ నేర్చునే;
హెచ్చుగుఁ గుందగుం; దొడరు టెల్ల విధంబుల కోర్చు టట్లుగా,
కిచ్చఁ దలంచి యొక్క మెయి నిత్తఱిఁ బొందగు చేఁతయుందగున్.

(c) క్రింది పద్యంలో వర్షాగమన సందర్భంలో కవి పాటించిన వర్ణనౌ చిత్యాన్ని విశ్లేషించండి. *10*

మిగుల జగంబు బెగ్గడిల మించెఁద దుద్ధత వృష్టి యద్భుతం
బగుచు, ఘనా ఘనౌఘ సముదగ్ర నిరర్గళ ఘుర్ఘ రార్భ టీ
ల గ న ఘనోచ్చల జ్జల ఝళంఝళ నిర్ఘల జర్జరీభవ
న్నగ విగళ చ్ఛిలాగణ ఘణంఘణ ఘోషణ భీషణంబుగన్

(d) క్రింది పద్యంలోని తెలుగు భాషా శైలిని వివరించండి. *10*

రాముఁడు గముఁడంచును ధరాజనురెల్ల నుతింపదిట్టవై
భీముని చాపమున్ విఱిచి వ్రేలెద వందుల కేమిగాని యీ
శ్రీమహిశేశు కార్ముకముఁ జేకొని యెక్కిడుదేని నేఁడు నీ
తో మఱి పోరు సల్పి పడఁ ద్రోతు రణస్థలి నీ శరీరమున్.

(e) క్రింది పద్యంలోని నిందాస్తు తిమూలంగా కవి లక్ష్యాన్ని వ్యక్తంచేయండి. 10

కోరిక లీను వైకుంఠంబులోని లో
నగరిలో నామూల నవ్యదివ్య
సౌధంబు దాపలి సరసమందారవ
నాంతరామృత సరః ప్రాంత చంద్ర
కాంతో పలోత్పల కల్పిత పర్యంక
సకల సాభాగ్య లక్షణ నివాస
లక్ష్మీమనోజ్ఞ విలాస వశీకృత
సంభోగ సామ్రాజ్య సంతతాభి
రామమూర్తికి వాంఛేతర ప్రపంచ
మేమిగావలె లీలార్థ మింతెకాని, చిత్ర చిత్రప్రభావ, దాక్షిణ్య భావ,...

**Q2.** (a) గుణనిధి పాత్ర ఆధారంగా సామాజిక, తాత్విక భూమికలను పరిశీలించండి. 20

(b) 'ఆంధ్ర నాయక శతకము' లోని భక్తి తత్వాన్ని వ్యక్తీకరించండి. 20

(c) శ్రీకృష్ణ రాయబారంలో ద్రౌపది పాత్రను పోషించటంలో కవి చూపిన మెళకువలను వివరించండి. 10

**Q3.** (a) దుష్యంతుని పాత్రకు ప్రసన్నతను చేకూర్చటానికి నన్నయ అనుసరించిన కథాకథన శిల్పాన్ని వివరించండి. 20

(b) కళా పూర్ణోదయంలో అపూర్వ కథా సంవిధాన వైచిత్రిని పోషించటంలో సూరన చూపిన ప్రతిభను ఆవిష్కరించండి. 20

(c) మొల్లరామాయణంలో పురుష పాత్రల విశ్లేషణలో గల ప్రత్యేకతను వ్యక్తంచేయండి. 10

www.prepp.in
Prepp
Your Personal Exams Guide

**Q4.** (a) తిక్కన తీర్చిన శ్రీకృష్ణరాయబారంలోని నాటకీయతను అనుశీలించండి. *20*

(b) గుణనిధి కథలో యజ్ఞదత్తుడు, సోమి దమ్మల వ్యక్తిత్వాలలో గల వైరుధ్యాన్ని విశదీకరించండి. *20*

(c) మొల్ల రామాయణంలోని బాలకాండ విశిష్టతను చర్చించండి. *10*

Prepp Your Personal Exam Guide

## SECTION B

౨5. క్రింది కవితా భాగాలను సూచించిన రీతిలో విశ్లేషించండి : *10×5=50*

(a) క్రింది పద్యాన్ని అలంకార రస దృష్టిలో వ్యాఖ్యానించండి. *10*

మృదుల కపోల పత్రముల మీఁదికి నుచ్చెడు కుండలమ్ములన్
పొదిగిన రత్న దీధితులు మోసులు నాటి ప్రభాత నీరజా
భ్యుదయము లైన దివ్యనయనోజ్వల దీప్తులు దాటి శీతరు
గ్వదనముదాటి ధర్మమయొకండు తదాస్యమునందుఁ దోఁచెడిన్.

(b) క్రింది కవితా భాగంలో చారిత్రక దృక్పథాన్ని పరిశీలించండి : *10*

ఈ మెగిరిన ఇనుపడేగ,
ఈ పండిన పంట నుంట,
ద్రోహాలను తూలగొట్టి,
దోషాలను తుడిచి పెట్టి,
స్వాతంత్ర్యం, సమభావం,
సౌభ్రాత్రం సౌహార్దం
పునాదులై ఇళ్ళు లేచి,
జనావళికి శుభం పూచి –
శాంతి, శాంతి, కాంతి, శాంతి
జగమంతా జయిస్తుంది, ఈ స్వప్నం నిజమవుతుంది !
ఈ స్వర్గం ఋజు వవుతుంది !

www.prepp.in
Prepp
Your Personal Exams Guide

(c) క్రింది పద్యంలోని సాహిత్య చారిత్ర కాంశాల్ని వివరించండి. 10

యతియుంప్రాసయులేని సంస్కృత కవిత్వారణ్యమందున్న భా
రతవేదానఁ ఒదేను పర్వముల కాంధ్రత్వంబు నేర్పంచి శా
శ్వతుఁడై పోయిన తిక్కయజ్వకు నివాసంబైన నెల్లూరికిన్
నతులర్పింపుము స్నానమాడు మతి గణ్యంబైన పెన్నానదిన్.

(d) క్రింది కవితా పంక్తులను సౌందర్య కళా దృష్టితో వివేచించండి. 10

ఎట్టులది దాపురించెనో యేమొ యంత
నాకు సంనుల త్రోవల నల్ల దిగియె
నొక్క క్రూరార్క కిరణమ్ము, ఉద్విపాలి
నాగులాబి సోలి తూలి నన్ను వీడె
అప్పడు నావైపు చూచినాయలరు లేని
శూన్యమౌ మ్రోడు మ్రాకును జూచి, యొక్క
కోకిలమ్మకోయని యేడ్చెగొంతు నెత్తి !
మా కొరకు దారి బోయెడు మండపవను
డొకడు జాలిగనొక్క నిట్టూర్పు విసరె !



Prepp Your Personal Exam Guide

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

(e) క్రింది కవితా భాగాలను మనస్తత్వ దృష్టితో పరిశీలించండి. *10*

"నీ పయిన్ ఒక ఘోర భారము
మోపగా వచ్చితిని చెల్లీ
పాల ముంతువొ నీట ముంతువొ
బాధ్యతను గమనించి తల్లీ
నిన్ను రాయలు కన్నులందున
నిలిపినిందుకు పరితపించను
కాని దేశమ్మును తృణమ్మటు
కాల ద్రోయుట ఎట్లు సైతును ?
దేశ మొకదెన నీవు ఒక దెస
తేల్చుకొను మెయ్యది ఘనమ్మో
వ్యక్తి సంఘములందు ఎయ్యది
ప్రథమగణ్యమొ చెప్పవమ్మా !
గుండె రాయిగ చేసుకొని కడ
కొక్క మాటయె అందునమ్మా !
భూపతిని ఎటులైన విడిపో
వుటయె నీకు అవశ్యమమ్మా !"

**Q6.** (a) శ్రీ శ్రీ భావకవితా దృక్పథాన్ని వివరించండి. *20*

(b) శారద లేఖల్లో ప్రస్తావించిన యాత్రల ఆధారంగా కనుపర్తి వరలక్ష్మమ్మ పేర్కొన్న సామాజికాంశాలను పరిశీలించండి. *20*

(c) సంస్కర్త హృదయం, దిద్దుబాటు కథల ఆధారంగా స్త్రీ, పురుష మనస్తత్వాల భేదసాదృశ్యాలను తెలియజేయండి. *10*

www.prepp.in

**Q7.** (a) 'గబ్బిలము' ఖండ కావ్యంలో జాషువా ప్రయోగించిన ప్రతీకలమూలంగా సామాజికాంశాలను ఏ విధంగా విశ్లేషించాడో వివరించండి. *20*

(b) దేవులపల్లి కృష్ణశాస్త్రి రచించిన 'కృష్ణపక్షం'లో భావకవిత్వ తత్వాన్ని శాఖలను విశ్లేషించండి. *20*

(c) సుబ్బయ్య 'అల్పజీవి'గా జీవించటానికి రాచకొండ విశ్వనాథ శాస్త్రి వ్యక్తంచేసిన కారణాలను వివరించండి. *10*

**Q8.** (a) రాజకీయ ఆర్థిక సామాజిక కోణాల్లో మధ్యతరగతి జీవిత చిత్రణను ఎన్.జి.ఓ. నాటకంలోని గోపి, రంగనాథం పాత్రల ఆధారంగా విశ్లేషించండి. *20*

(b) 'మంచికి హాని చెడ్డకి సహాయం చెయ్యకూడదు' అనే రాచకొండ విశ్వనాథ శాస్త్రి ఆలోచనను అల్పజీవి నవల ఆధారంగా తెలియజేయండి. *20*

(c) గురజాడ కథానికల్లో స్త్రీ పాత్రల ప్రాధాన్యాన్ని వివరించండి. *10*